# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 52 | పేజీలు: 4 | వెల: రూ.4/- | మంగళవారం 14 అక్టోబర్ 2025 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## బిల్డర్లూ.. ఖబడ్దార్ ఎప్పుడైనా..
# ఎక్కడైనా కూల్చిపారేస్తం!

**హైదరాబాద్, అక్టోబర్ 13 (నమస్తే ఉదయం)**

హైడ్రా అనేది ఒక ప్రత్యేక ప్రతిపత్తి కలిగిన సంస్థ అనీ, రియల్ఎస్టేట్ రంగంలో ఉన్నవాళ్లు.. ప్రత్యేకించి బిల్డర్లు చాలా జాగ్రత్తగా ఉండాలని, హైడ్రా వచ్చిన తర్వాత ఓఆర్ఆర్ లోపల ప్రాంతంలోని ప్రతీ నిర్మాణాన్ని పరిశీలిస్తున్నామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ చెప్పారు. తేడాలుంటే కూల్చివేతలు తప్పవని హెచ్చరించారు. హైదరాబాద్ నగరంలో బిల్డర్లు గతంలో ఎక్కడపడితే అక్కడ నిర్మాణాలు చేశారని, వర్టెక్స్, వాసవి లాంటి సంస్థల భవనాలను కూడా కూల్చేశామని, బిల్డర్లు సరిగా వ్యవహరించకపోతే ఊరుకునేదిలేదని ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో స్పష్టంచేశారు.

# సంక్షేమ హాస్టళ్లకు సత్వర చికిత్స

### హాస్టల్ వ్యవస్థలో అకౌంటబిలిటీ రావాలి
### విద్యార్థులు, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందికి ఫేస్ రికగ్నేషన్
### టెక్నాలజీ ద్వారా విద్యార్థులకు అందించే భోజనంపై క్వాలిటీ చెక్
### సంక్షేమహాస్టళ్ల పనితీరుపై అధికారులతో సీఎం రేవంత్ ఉన్నతస్థాయి సమీక్ష



**హైదరాబాద్, అక్టోబర్ 13 (నమస్తే ఉదయం)**

రాష్ట్రంలోని సంక్షేమ హాస్టళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. పూర్తిస్థాయి డేటాతో సంక్షేమ హాస్టళ్ల వ్యవస్థలో అకౌంటబిలిటీ ఉండేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. హాస్టళ్లలో విద్యార్థులు, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందిని పూర్తిగా ఫేస్ రికగ్నిషన్ సిస్టమ్ పరిధిలోకి తీసుకురావాలన్నారు. సంక్షేమ విభాగాల ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం సమీక్ష నిర్వహించారు. వివిధ సంక్షేమ విభాగాల ఉన్నతాధికారుల తో కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం సమీక్ష నిర్వహించారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వివిధ సంక్షేమ విభాగాల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగుల సంక్షేమ విభాగాల పనితీరు, పథకాల అమలుపై ఈ సమావేశంలో చర్చించారు. విద్యార్థులకు అందించే భోజనం క్వాలిటీ చెక్‌కు టెక్నాలజీని ఉ పయోగించుకోవాలని.. విద్యార్థులకు సరైన పోషకాలతో కూడిన పౌష్టిక ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హాస్టళ్లలో విద్యార్థులకు అందించే దుస్తులు, పుస్తకాలు వారికి చేరుతున్నాయో లేదో ధ్రువీకరించాలని తెలిపారు. మౌలిక వసతులకు సంబంధించి ప్రతీ హాస్టల్‌లో పరిస్థితులపై పూర్తిస్థాయి డేటాను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్డేట్ చేసేలా చర్యలు తీసుకోవాలని.. ఇందుకు అవసరమైన టెక్నాలజీని ఉపయోగించుకోవాలని సూచనలు చేశారు సీఎం. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని సమీక్షించేందుకు ప్రత్యేక విధానం అనుసరించాలన్నారు. ఇందుకు సంబంధించి ఏరియలవారీగా హాస్టళ్లను సమీపంలో ఉన్న మెడికల్ కళాశాలలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్‌తో లింక్ చేయాలని ఆదేశించారు. తరచూ హాస్టళ్లను సందర్శించి హెల్త్ చెకప్స్ చేసేలా చూడాలన్నారు. రాష్ట్రంలో సంక్షేమ హాస్టళ్లకు సంబంధించి.. ప్రతీ నెలా గ్రీన్ ఛానల్‌లో నిధులు అందించేందుకు యాక్షన్ ప్లాన్ రూపొందించాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. పూర్తి

..మిగతా 2లో




# అద్భుతంగా మేడారం అభివృద్ధి

### గడువు లోగా పనులు పూర్తి చేయాల్సిందే
### మంత్రి సీతక్కతో కలసి మేడారం పనులపై సమీక్ష
### 70 కోట్ల కాంట్రాక్ట్ కోసం కక్కుర్తి పడే మనిషిని కాదు
### మీడియా సమావేశంలో మంత్రి పొంగులేటి వ్యాఖ్య

**హైదరాబాద్, అక్టోబర్ 13 (నమస్తే ఉదయం)**

మేడారం అభివృద్ధికి రూ.212 కోట్ల నిధులతో మాస్టర్ ప్లాన్ రూపొందించామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. నిధులు ఎక్కువైనా ఇచ్చేందుకు సిద్ధంగా ఉ న్నామని, మేడారంలో భక్తులకు అన్ని రకాల సదుపాయాలు ఉండాలని సూచించారు. అభివృద్ధి పనులపై అందరి సూచనలు తీసుకుంటాం. కేవలం ప్రాంగణం అభివృద్ధి కోసమే రూ.101 కోట్లు కేటాయించామన్నారు. ఎంత ఖర్చయినా సరే.. మేడారం ప్రాంగణాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుతాం అని తెలిపారు. మేడారం అభివృద్ధి పనులను మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస రెడ్డి పరిశీలించారు. మేడారం గద్దెల ప్రాంగణ పునర్నిర్మాణ పనులపై అధికారులతో సమీక్షించారు. నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భక్తుల భద్రత, రక్షణకు ప్రాధాన్యత ఇస్తూ ఆధునీకరణ పనులు చేస్తున్నట్లు తెలిపారు మంత్రి. 90 రోజుల్లో పనులు పూర్తి చేస్తామని అన్నారు. రాతి కట్టడాలకు కావల్సిన గ్రానైట్ పొరుగు రాష్ట్రాల నుండి తెప్పిస్తున్నట్లు చెప్పారు. శాశ్వత ప్రతిపాదకన పనులు చేస్తున్నామని అన్నారు.ఆదివాసీల ఆచార సంప్రదాయాలకు విఘాతం కలుగకుండా నిర్మాణాలు చేపట్టబోతున్నట్లు తెలిపారు. గత జాతరకు కోటిమంది భక్తులు హాజరయ్యారని.. ఈసారి భక్తుల సంఖ్య డబుల్ అవుతుందని

..మిగతా 2లో



# అవినీతి రాష్ట్రంగా తెలంగాణ

### ఏపని చేయాలన్నా పర్సెంటీజీలు వసూళ్లు
### కాంగ్రెస్ రాకతో అభివృద్ధి వెనక్కి
### కార్యకర్తల భేటీలో హరీష్ రావు

**హైదరాబాద్, అక్టోబర్ 13 (నమస్తే ఉదయం)**

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తెలంగాణను అత్యంత అవినీతి రాష్ట్రంగా మార్చేశారని మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి నేత హరీశ్‌రావు విమర్శించారు. ఏ పని జరగాలన్నా కాంగ్రెస్ నేతలు కమీషన్లు అడుగుతున్నారని ఆరోపించారు. రహమత్‌నగర్‌లో పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌ను ఓడిస్తేనే ఆరు గ్యారంటీలు అమలవుతాయి. మా హయాంలో పేదల కోసం బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేశాం. అక్కడ పనిచేసే వైద్యులు, సిబ్బందికి జీతాలు ఇవ్వడం లేదు. ఔషధాలు కూడా ఉండటం లేదు. హైడ్రా పేరుతో పేదల ఇళ్లే కూలుస్తున్నారు.. పెద్దలవి కూల్చడం లేదని హరీశ్‌రావు ఆరోపించారు. ఆరు గ్యారంటీలు వంద రోజుల్లో అమలు చేస్తామని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం హామీలు ఇచ్చిందని.. 700 రోజులు దాటినా వాటిని అమలు చేయడం లేదని.. అందుకే అందుకే రేవంత్ రెడ్డికి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో సురుకు తగలాలని ప్రజలు కోరుకుంటున్నారని హరీశ్‌రావు అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక చాలా ముఖ్యమైన ఎన్నిక అని..యావత్ తెలంగాణ ప్రజలు జూబ్లీహిల్స్ వైపు చూస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ చిత్తు చిత్తుగా ఓడితే రేవంత్ రెడ్డికి కనువిప్పు కలుగుతుందని రాష్ట్ర ప్రజలు చూస్తున్నారన్నారు. లేకుంటే ఆరు గ్యారెంటీలు ఎగ్గొట్టినా, హామీలు అమలు చేయకపోయినా, హైడ్రా పేరిట పేదల ఇండ్లు కూల్చినా నాకే ఓటు వేశారని రేవంత్ అంటాడని చెప్పారు. ఉద్యోగాలు రావాలన్నా..

..మిగతా 2లో

# లంచం తీసుకుంటే చూస్తూ ఊరుకోం

### రాష్ట్ర పోలీస్ సిబ్బందికి డిజిపి హెచ్చరిక

హైదరాబాద్, అక్టోబర్ 13 (నమస్తే ఉదయం) పోలీసులు లంచగొండులుగా మారినా, సివిల్ తగాదాల్లో తలదూర్చిన కఠిన చర్యలు తీసుకుంటామని తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి హెచ్చరిచారు. పోలీస్ స్టేషన్‌లలో సివిల్ వివాదాలకు తావు లేదని డీజీపీ శివధర్ రెడ్డి స్పష్టం చేశారు. సివిల్ వివాదాల కోసం సివిల్ కోర్టులు ఉ న్నాయని వివరించారు. పోలీస్ స్టేషన్ అడ్డాగా సివిల్ పంచాయితీ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సోమవారం రాష్ట్ర పోలీస్ సిబ్బందికి డీజీపీ శివధర్ రెడ్డి లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలని డీజీపీ ప్రస్తావించారు. యూనిఫాం, అవినీతి ఒకే దగ్గర ఉండవని తేల్చిచెప్పారు. ఒక్క పోలీస్ అధికారి అయినా లంచం తీసుకుంటే డిపార్ట్‌మెంట్ మొత్తానికి చెడ్డ పేరు వస్తుందని చెప్పుకొచ్చారు. డిపార్ట్‌మెంట్‌లో లంచం తీసుకుంటే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రజల భద్రత పోలీసు ప్రధాన బాధ్యత అని

..మిగతా 3లో



# ప్రధాన మంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకం
# రైతులకు వరం: ఎంపీ డీకే అరుణ

గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 13(నమస్తే ఉదయం)

లిరైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం కొత్తగా 'ప్రధాన మంత్రి ధన్ ధాన్య కృషి యోజన' పథకాన్ని రూపొందించిందని,ప్రధాన మంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకం రైతులకు వరం లాంటిదని మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డికె.అరుణమ్మ అన్నారు.

సోమవారం గద్వాలలోపట్టణంలోని డికె. బంగ్లా లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో డికె. అరుణమ్మ గారు మాట్లాడుతూ..దేశంలో 100 జిల్లాల్లో ఈ పథకం అమలవుతుందని, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో గద్వాల జిల్లా , నారాయణపేట, నాగర్‌కర్నూల్ జిల్లాలను ఎంపిక చేశారని తెలిపారు.

జోగుళాంబ గద్వాల్ జిల్లా.

రైతుల ఆదాయం పెంచేందుకు ప్రధాన మంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకం ప్రారంభం!

దేశ వ్యాప్తంగా 100 జిల్లాలు ఎంపిక .

తెలంగాణ రాష్ట్రంలో 4 జిల్లాలకు అవకాశం రాగా.

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో 3 జిల్లా లు ఎంపిక కావడం .

మొదటి విడత లో 960 కోట్ల రూపాయలు విడుదల చేయడం జరిగింది .

రైతులకు సులభతర రుణాలు, నీటిపారుదల సౌకర్యాల మెరుగుదల ప్రధాన లక్ష్యం!

జోగులాంబ గద్వాల దేశవ్యాప్తంగా ఎంపికైన 100 జిల్లాల్లో ఒకటి!

రైతులు పాడి పశువులు, గొర్రెలు, కోళ్ల పెంపకంపై దృష్టి పెట్టాలి!వ్యవసాయ ఉత్పాదకత, నీటిపారుదల, రుణ సౌకర్యాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి!

ఈ పథకం ఆరు సంవత్సరాలు కొనసాగనుంది.ప్రపంచంలో భారతదేశం 11 స్థానం నుండి



నాలుగవ స్థానంకి రావడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీగారి కృషి మరువలేని అన్నారు.రైతులు అభివృధి ద్రుష్టి లో ఉంచుకుని కేంద్ర వ్యవసాయ మంత్రి చౌహాన్ సింగ్ దురా ద్రుష్టి ఈ పథకానికి పురుడు పోశాడు.రైతుల ఆదాయం పెంపు దిశగా కృషి చేస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ మరియు బీజేపీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం.

2047 నాటికి ప్రపంచం లో ని అభివృధి దేశంగా లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు నరేంద్ర మోదీ.పాలమూరు ఉమ్మడి జిల్లా లోని మూడు జిల్లాల రైతాంగ తరుపున నరేంద్ర మోడీ గారికి ,కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ కి ధన్యవాదాలు తెలిపారు.ఈ ప్రాంతంలో అభివృద్ధి జరుగుతున్నది గ్రామాల్లో అభివృద్ధి జరుగుతున్నది ,తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతున్నది అంటే నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయినప్పటి నుంచి అభివృద్ధి జరుగుతుందన్నారు.గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేయాలని గ్రామ పంచాయతీలకు డైరెక్టుగా నిధులు విడుదల చేసినటువంటి ప్రధానమంత్రి ఎవరైనా ఉన్నారంటే కేంద్ర ప్రభుత్వం , నరేంద్ర మోడీ ప్రభుత్వం.. మన ఉత్పత్తిని మనం ఇంకా కొన్ని ధాన్యాలు గాని ,ఆయిల్స్ గాని విదేశాల నుంచి ఉత్పత్తి చేసుకుంటున్నాం అన్ని ధాన్యాలు ఉత్పత్తితోపాటు మన దేశంలో ఉత్పత్తి చేసుకునే విధంగా వాటిని ఉత్పత్తి పెంచుకోవడం తద్వారా మార్కెట్లో బయటకు ఎగుమతిని చేయడానికి కూడా అవకాశం ఉంటుందని అన్నారు.జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు,బిజెపి జిల్లా యువ నాయకురాలు డికె. స్నిగ్ధా రెడ్డి ,జిల్లా మాజీ అధ్యక్షుడు రామచంద్రా రెడ్డి,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్లు బండల వెంకట రాములు, అక్కల రమాదేవి, గద్వాల పోటీ చేసిన అభ్యర్థి బలిగేరా శివారెడ్డి, గద్వాల పట్టణ అధ్యక్షురాలురజక జయశ్రీ,బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు మీర్జాపురం వెంకటేస్వర రెడ్డి తదితరులు హాజరయ్యారు..

# థర్డ్ పార్టీ ఏజెన్సీలను రద్దు చేయాలి

### నేరుగా వ్యవసాయ మార్కెట్ కమిటీల నుండే వేతనాలు చెల్లించాలి

### యూనియన్ రాష్ట్ర కార్యదర్శి యాటల సోమన్న

జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 13(నమస్తే ఉదయం):రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ మార్కెట్ కమిటీలో థర్డ్‌పార్టీ ఏజెన్సీలను రద్దు చేసి, నేరుగా వ్యవసాయ మార్కెట్ కమిటీల నుండే వేతనాలు చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ మార్కెట్ సెక్యూరిటీ గార్డ్స్ యూనియన్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి యాటల సోమన్న రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం యూనియన్ జిల్లా అధ్యక్షులు బొట్ల వెంకటేష్ అధ్యక్షతన జనగామ జిల్లా 2వ మహాసభ జరిగింది. ఈ సందర్భంగా యాటల సోమన్న ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ మార్కెట్ యార్డులలో ఔట్ సోర్సింగ్ పద్దతిలో పని చేస్తున్న సెక్యూరిటీ గార్డ్స్‌ల శ్రమను కారుచౌకగా దోచుకుంటున్నారని, రాష్ట్రంలో అనేక థర్డ్ పార్టీ ఏజెన్సీలు పిఎఫ్, ఇఎస్ఐ చెల్లించడ కుండా జాప్యం చేస్తున్నాయని దీంతో గార్డులను అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాబట్టి థర్డ్ పార్టీ ఏజెన్సీ వ్యవస్థను రద్దు చేసి నేరుగా మార్కెట్ కమిటీల నుండే వేతనాలు చెల్లించాలన్నారు. చేశారు. రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా పని చేస్తున్న సెక్యూరిటీ గార్డులకు కనీస వేతనం రూ.26,000%-% ఇవ్వాలని డిమాండ్ చేశారు. సంవత్సరాలుగా పని చేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేసి, ఉద్యోగభద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం చాలీ చాలనీ



సీఐటీయూ వ్యవసాయ మార్కెట్ సెక్యూరిటీ గార్డ్స్ జిల్లా మహా సభ లో మాట్లాడుతున్న యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సోమన్న

వేతనాలున్నాయని, వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పిఆర్‌సి ప్రకటించి, కనీస వేతనం రూ. 26,000/%-%లు నిర్ణయించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల సాంబయ్య మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మార్కెట్ యార్డులలో రైతుల సరుకులను రక్షించడం, వేలంపాటలు నిర్వహించడం, క్లరికల్ పనులు చేయడం మరియు కారు డ్రైవర్లుగా ముఖ్యంగా చెక్‌పోస్టులలో వ్యవసాయ దినుసుల రవాణా వాహనములను ఆపి తనిఖీ చేసి స్వయంగా ఆన్‌లైన్ (ట్యాబ్, కంప్యూటర్) ద్వారా రశీదు జారీ చేసి, మార్కెట్ ఫీజు వసూలు చేసి ఆదాయం పెంచడంలో రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా పని చేస్తున్నప్పటి గుర్తింపు లేదన్నారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగి పమాద మరణ చెందితే రూ.5 లక్షలు, సహాజ మరణం చెందితే రూ.2లక్షలు ఆంధ్రప్రదేశ్‌లో ఔట్ సోర్సింగులకు చెల్లిస్తున్నట్లుగా తెలంగాణలో కూడా చెల్లించాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్ మాట్లాడుతూ 4 లేబర్ కోడ్‌లు అమల్లోకి వస్తే ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల పరిస్థితి "పెనం మీద నుండి పొయ్యిలో పడిన" చందంగా మారనున్నది. ప్రైవేట్ సెక్యూరిటీ రంగంలో కాంట్రాక్ట్ పొంది ఏజెన్సీను నిర్వహిస్తున్న ప్రైవేట్ ఏజెన్సీలకు, తమ ఉద్యోగులను యదేచ్ఛగా దోపిడీ చేసేందుకు వీలుగా కాంట్రాక్టు లేబర్ రెగ్యులేషన్ అండ్ ఎబాలిషన్ చట్టం%-%1970ని ఓఎస్‌హెచ్‌డబ్ల్యూసి కోడ్‌లో కలిపేసిందని, ఇప్పుడున్న చట్టం ప్రకారం 20 మంది కార్మికుల స్థాయి సంఖ్యను 50కి పెంచింది. అంటే 50 మంది కంటే తక్కువ మంది సెక్యూరిటీ కార్మికులను పెట్టుకున్న ఏ సంస్థ ఇక లైసెన్స్ తీసుకోవాల్సిన పనిలేదు. గత చట్టం ప్రకారం కనీస వేతనాలు, సామాజిక భద్రతా పథకాలు అమలు చేయించే బాధ్యత ప్రిన్సిపల్ ఎంప్లాయర్‌కు ఉంది. ఇప్పుడు వచ్చే కొత్త కోడ్‌లో వీటన్నింటినీ తీసేశారు. పేరుకే సామాజిక భద్రతా కోడ్ వచ్చింది. కానీ ఇది నేతి బీరకాయలో నెయ్యి చందంగా ఉంది. ఇందులో ఈపిఎఫ్ చట్టం ప్రకారం ఇప్పుడున్న 12% కాంట్రిబ్యూషన్‌ను 10 శాతానికి తగ్గించింది. దీనిపై వడ్డీ రేటు, పించను, ఇన్సూరెన్స్ లాంటి విషయాల్లో గవర్నమెంట్‌కే అధికారం ఇచ్చింది. ఆఖరికి ఈపిఎఫ్ నుండి విచ్చలవిడిగా కొన్ని సంస్థలను మినహాయింపు ఇచ్చే వీలుంది. ఇది అమల్లోకి వస్తే ఏ ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీ కూడా పిఎఫ్, ఈఎస్ఐ, గ్రాట్యుటీ, మెటర్నటీ లీవు తదితర ప్రయోజనాలు ప్రమాదంలో పడనున్నాయి. కాబట్టి మార్కెట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులందరూ ఐక్యంగా లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా ఉద్యమించాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభలో వెంకటరమణ సత్యనారాయణ కుమార్ ప్రవీణ్ నిరోషా రమేష్ శ్రీనివాసు సమీనా తదితరులు పాల్గొన్నారు.


ప్రజా వాణిలో భాగంగా ప్రజల నుండి విజ్ఞప్తులను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్

## ప్రజల విజ్ఞప్తులను వేగవంతంగా పరిష్కరించాలి

### అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 13(నమస్తే ఉదయం): ప్రజావాణి పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం అదనపు కలెక్టర్ లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) బెన్ షాలోమ్ లతో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి 38 దరఖాస్తులు స్వీకరించారు. అందులో కొన్ని దరఖాస్తులు ఇలా ఉన్నాయి. లింగాల ఘన్పూర్ మండలం నెల్లుట్ల గ్రామానికి చెందిన విశ్రాంత అధ్యాపకులు నడిగోటి సోమయ్య తన దరఖాస్తు అందిస్తూ...సర్వే నెంబర్ 263 పట్టా భూమిలో 25 ఎకరాల భూమి ఉందని, 1938లో వర్షపు నీరు చెరువుకు వెళ్లేందుకు నీటిపారుదల శాఖ పంట కాల్వ నిర్మించిందని, ప్రస్తుతం శివరాత్రి ఐలయ్య అనే వ్యక్తి దౌర్జన్యంగా కానీలు లు పాతి వర్షపు నీరు చెరువుకు వెళ్లకుండా అడ్డుకొని పంట కాల్వను పూడ్చి వేయడంతో తన భూమిలో నీరు నిలుస్తున్నదని అధికారులు తగు చర్య తీసుకోవాలని విజ్ఞప్తి అందించారు.జనగామ మండలం చౌడారం గ్రామానికి చెందిన ముక్క రాజయ్య తన తండ్రి పేరుతో ఉన్న భూమి సర్వే నెంబర్ 10/ 79 లోని 1.20 ఎకరం భూమిని వారసత్వంగా పట్టా మార్పిడి చేసి ఇవ్వాలని కోరారు.బచ్చన్నపేట మండలం నాగిరెడ్డిపల్లి కి చెందిన తాలిరెడ్డి మధుసూదన్ రెడ్డి గ్రామ రెవెన్యూ సర్వేనెంబర్ 202లో పూర్వీకుల నుండి సంక్రమించిన 1.10 ఎకరంలో భూమి కి రైతుబంధు అందుతుందని తన భూమి లేదని దయాధులు చెబుతున్నారని, అట్టి భూమికి హద్దులు చూపించి ఇవ్వాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.దేవరుప్పల మండలం నిర్మల గ్రామానికి చెందిన దూదేకుల జమాల్ సర్వేనెంబర్ 260లో 20 గుంటలు 290 లో 20 గుంటలు పాత పుస్తకంలో నమోదుగా ఉన్నదని కొత్త పుస్తకంలో ఎక్కించి ఇవ్వాలని దరఖాస్తు అందించారు.స్టేషన్ఘన్పూర్ కు చెందిన సముద్రాల శంకర్ తనకు స్టేషన్ఘన్పూర్ శివారులో 494/సి, 500/1 లో 3.20 ఎకరముల భూమి ఉందని, కాస్తు లో ఉన్నానని పుస్తకంలో నమలి గొండ లో అని తప్పుగా నమోదయినందున స్టేషన్ఘన్పూర్ శివారు అని నమోదు చేసి ఇవ్వాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రతి దరఖాస్తును సమగ్రంగా సమీక్షించి సంబంధిత అధికారులకు అందజేయడం జరుగుతుందని, సమస్యలను తప్పనిసరిగా పరిష్కరిస్తామని తెలియజేశారు.ఈ ప్రజావాణి లో జనగామ, స్టేషన్ ఘన్పూర్ ఆర్డీఓ లు గోపిరామ్, డి.ఎస్.వెంకన్న, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిణి వసంత, గృహనిర్మాణ శాఖ పీడీ మాతృ నాయక్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర రెడ్డి, కలెక్టరేట్ ఏ.ఓ.శ్రీకాంత్, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అద్భుతంగా మేడారం అభివృద్ధి

మొదటి పేజీ తరువాయి...

అంచనాలు వేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఇక ఇటీవల తనపై వచ్చిన విమర్శలపై కూడా మంత్రి పొంగులేటి స్పందించారు. నేను ఏంటో అందరికీ తెలుసు. రూ.70 కోట్ల కాంట్రాక్టు కోసం తాపత్రయపడే అవసరం లేదు. నాపై సహచర మంత్రులు ఫిర్యాదు చేశారంటే నమ్మబుద్ధి కావడం లేదు. నా మీద ఫిర్యాదు చేయడానికి అసలు ఏం ఉంది. సీతక్క, సురేఖ ఇద్దరూ సమ్మక్క-సారక్కలాగ పనిచేస్తున్నారని పొంగులేటి అన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తనపై మంత్రి కొండా సురేఖ ఫిర్యాదు చేశారని అనుకోవటం లేదని అన్నారు. తనపై ఫిర్యాదు చేయటానికి ఏముంటుందని అన్నారు. రూ.70 కోట్ల కాంట్రాక్ట్ కోసం తాపత్రయ పడే అంత అవసరం తనకు లేదన్నారు. అయితే తన శాఖలో, వరంగల్ జిల్లా రాజకీయాల్లో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పెత్తనం చేస్తున్నారని, ఆయన జోక్యం మితిమీరుతోందని దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, ఆమె భర్త కొండా మురళి శనివారం కాంగ్రెస్ అధిష్ఠానానికి ఫిర్యాదు చేశారని మంత్రి పీఆర్ఓ మీడియాకు ఒక ప్రకటనలో తెలిపిన విషయం తెలిసిందే.

## సంక్షేమ హాస్టళ్లకు సత్వర చికిత్స

మొదటి పేజీ తరువాయి...

డేటాతో సంక్షేమ హాస్టళ్ల వ్యవస్థలో జవాబుదారీతనం కనిపించాలని స్పష్టం చేశారు. విద్యార్థులకు అందించే భోజనం నాణ్యతను సాంకేతిక పరిజ్ఞానంతో తనిఖీ చేయాలన్నారు. విద్యార్థులకు సరైన పోషకాలతో కూడిన పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి హాస్టల్‌లో మౌలిక సదుపాయాలపై పూర్తి స్థాయి డేటాను సాంకేతిక పరిజ్ఞానంతో ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని సమీక్షించేందుకు ప్రత్యేక విధానం అనుసరించాలని, హాస్టళ్లను సమీపంలోని వైద్య కళాశాలలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లకు అనుసంధానం చేయాలని సీఎం సూచించారు. అధికారులు తరచూ హాస్టళ్లను సందర్శించి ఆరోగ్య తనిఖీలు చేయాలని దిశానిర్దేశర చేశారు.

## అవినీతి రాష్ట్రంగా తెలంగాణ

మొదటి పేజీ తరువాయి...

పింఛన్లు రావాలన్నా, పథకాలు అమలు కావాలన్నా, హైడ్రా ఆగాలన్నా బీఆర్ఎస్ పార్టీ గెలవాలి, మాగంటి సునీతా గెలవాలన్నారు. రెండేళ్లలో రేవంతు రెడ్డి రాష్ట్రాన్ని అవినీతిమయంగా చేసిందని.. కేసీఆర్ ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దితే, అత్యంత అవినీతి రాష్ట్రంగా తయారు చేసిందని మండిపడ్డారు. బిల్డింగ్ పర్మిషన్‌కు స్క్వేర్ ఫీట్‌కు రూ.75, ఫైనాన్స్ బిల్లు క్లియర్ కావాలంటే 12శాతం కమిషన్ ఇవ్వాలట అంటూ ఆరోపించారు. ఇళ్లు జాగ, భూముల సమస్యలు పరిష్కారం కావాలంటే 40 శాతం భూములు రాసివ్వాలట.. మొత్తం పర్సెంటేజీలు డిసైడ్ చేసిందని ధ్వజమెత్తారు. ఒకప్పుడు తెలంగాణ అంటే పెట్టుబడులకు స్వర్గధామమని.. తెలంగాణ ఏ పథకం ప్రారంభిస్తే దేశం మొత్తం ఆ పథకం ప్రారంభించేదని.. తెలంగాణ అనుసరిస్తే, దేశం ఆచరించేదన్నారు. ఒక రాష్ట్రం ఎట్ల ఉండాలో కేసీఆర్ తయారు చేస్తే, రాష్ట్రం, సీఎం ఎట్ల ఉండగూడదో రేవంతు తయారు చేసిందని విమర్శించారు. ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చారని.. గాంధీ టోపీలు పెట్టి ప్రజలను మోసం చేశారని.. కేసీఆర్ 350 బస్తీ దవాఖానలు ప్రారంభించారని.. ఉచితంగా పరీక్షలు చేసే విధంగా డయాగ్నోస్టిక్స్ సెంటర్లు ప్రారంభిస్తే రేవంత్ ప్రభుత్వం బస్తీ దవాఖానలకు సుస్తీ పట్టించిందని.. ఆరు నెలలుగా బస్తీ దవాఖానల వైద్య సిబ్బంది జీతాలు చెల్లించడం లేదు, మందులు లేవన్నారు.


. అత్తాపూర్ శ్రీ మేధా జూనియర్ కళాశాలలో బ్రెయిన్ వేవ్-2025 కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కళాశాల చైర్మన్ నాగ అయ్యన్నబాబు


బ్రెయిన్ వేవ్‌లో రూపొందించిన ప్రదర్శనలను వివరిస్తున్న విద్యార్థులు

## అత్తాపూర్ శ్రీ మేధా జూనియర్ కళాశాలలో బ్రెయిన్ వేవ్-2025

### ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శనలు

రాజేంద్రనగర్, అక్టోబర్ 13(నమస్తే ఉదయం) విద్యార్థులు నైపుణ్యతతో కూడిన విద్యను అభ్యసిస్తు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అత్తాపూర్‌లోని శ్రీ మేధా జూనియర్ కళాశాల చైర్మన్ నాగ అయ్యన్నబాబు తెలిపారు. విద్యార్థుల్లోని సృజనాత్మతకను వెలికితీసేందుకు అత్తాపూర్‌లోని శ్రీ మేధా కళాశాలలో సోమవారం బ్రెయిన్ వేవ్-2025 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల చైర్మన్ నాగ అయ్యన్నబాబు, ప్రిన్సిపల్ సుజాతలు పాల్గొన్నారు. వివిధ అంశాలపై విద్యార్థులు రూపొందించిన ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రదర్శనలను తిలకించి వారిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. బ్రెయిన్ వేవ్‌లో ప్రదర్శనలు ఇచ్చిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. వారు మాట్లాడుతూ ఏటా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం వల్ల విద్యార్థులు తరగతి గదిలో చదివిన విషయాలను ప్రాక్టికల్‌గా అర్థం చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. కామర్స్, సైన్స్ విభాగంలో అన్ని విషయాల పట్ల అవగాహన కల్పించేందుకు విద్యార్థులకు బ్రెయిన్ వేవ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఉత్తమ విద్యాబుద్ధులతో పాటు ప్రాక్టికల్స్ నిర్వహించి నైపుణ్యాన్ని పెంపొందిస్తున్నామన్నారు. బ్రెయిర్ వేవ్ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో టీమ్ వర్క్ విధానం అలవడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


ఘట్కేసర్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన సీఐ బాలస్వామి..

## భారత రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్: సి ఐ బాలస్వామి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( ఘట్కేసర్ మున్సిపల్ ) అక్టోబర్ 13 ( నమస్తే ఉదయం ) :- ఘట్కేసర్ లో ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలు తీసుకెళ్లడానికి 235వవారం నిత్య పూలమాల కార్యక్రమం చేపట్టినారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎం బాలస్వామి పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బాలస్వామి మాట్లాడుతూ... స్వాతంత్రం వచ్చిన తరువాత భారత దేశానికి ఒక దశ దిశ చూపిన మహానేత అంబెడ్కర్ అని కొనియాడారు. మహనీయుల ఆలోచన విధానం ముందుకు తీసుకువెళ్లడం చాలా గొప్ప విషయం అన్నారు. ప్రతి వారం నిత్యపూలమాల కార్యక్రమం నిర్వహించడం చాలా గొప్ప విశేషం అన్నారు. మహనీయుల జీవిత చరిత్రలను యువకులు అందరు తెలుసుకొని వాళ్ల ఆశయ సాధన కోసం కంకణ బద్దులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో అందరిని భాగస్వామ్యులను చేస్తున్న ప్రబుద్ధ భారత్ ప్రతినిధులకు అభినందనలు తెలిపారు. ఇలా ప్రజలను చైతన్య పరుస్తున్న యం.అరుణ్ కుమార్ ను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ ఎ రాఘువేంద్ర, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు మేకల దాస్, అంబేద్కర్ యువజన సంఘం ఇ డబ్ల్యూ ఎస్ కాలనీ అధ్యక్షుడు బండారి రాందాస్ , కె నర్సింగరావు, కె ఈశ్వర్, కడప రవి, బాలనగరం సురేష్ గౌడ్, జి అంజయ్య, ఇ జగదీష్, టి శ్రీరామ్, శ్రీకాంత్, సి ఆనంద్, ఎం శ్రీనివాస్, సి నిఖిల్, సి ఉపేందర్, డి భరత్, జి ప్రవీణ్, జె అఖిల్, లలిత్, ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నీ అక్రమాలే...అవకతవకలే, సంఘం చెల్లదు

### అక్రమాలకు పాల్పడిన వారిపై చట్టరీత్యా చర్యలు తప్పవు

### ప్రతి పైసా లెక్క చెప్పాల్సిందే

### చిత్తారమ్మ విచారణలో జికోఆ వెంకట్ రెడ్డి వెల్లడి

కూకట్ పల్లి, అక్టోబర్ 13 (నమస్తే ఉదయం) చిత్తారమ్మ డబుల్ బెడ్ రూమ్ సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన సంఘం చెల్లదని, ఇందులో జరిగినవి బయటపెడతానని, అవకతవకలన్నీ ప్రతీ పైసాకు లెక్క చెప్పాల్సిన అవసరం ఉందని, అక్రమాలకు పాల్పడిన వారిపై చట్టరీత్య చర్యలకు పోలీసుకు సిఫారసు చేస్తామని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కో ఆపరేటివ్ సొసైటీ జిల్లా అధికారి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం ఆయన అధికారుల బృందంతో బాలానగర్ డివిజన్ లోని చిత్తారమ్మ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయానికి వెళ్లి డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రతీ లబ్ధిదారుడిని అందరు సమక్షంలోనే విధిగా అన్ని విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 108 మందికి చిత్తారమ్మ బస్తీలో అప్పటి ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించి ఇవ్వడం జరిగిందని, లబ్ధిదారులంతా మహిళలే అన్నారు. కానీ ఇక్కడ ఏర్పడిన సంఘంలో లబ్ధిదారుల భర్తలు సభ్యులుగా ఉండటం ఎంతో



ఆశ్చర్యానికి గురయ్యానని, ఇది సరికాదని స్పష్టం చేశారు. ఇక్కడి విషయాలను అన్నింటిని స్పష్టంగా పరిశీలించడం జరిగిందని, ఇది అంతా తూచ్ అని, చట్ట విరుద్ధమని అన్నారు. దీపావళి పండగ తర్వాత కొత్తగా కో ఆపరేటివ్ సొసైటీని ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ చిత్తారమ్మ డబుల్ బెడ్ రూం ఇళ్లలో అనేక సమస్యలు ఉన్నాయని ఎవరూ పట్టించుకోవడం లేదని చెప్పారు. తాజ్ బేకరి ఏర్పాటు చట్ట విరుద్ధంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సభ్యులు ఎవరికీ తెలియకుండా దొంగ చాటుగా తీర్మానం చేసి ఏర్పాటు చేశారని తీవ్రంగా విమర్శించారు. తాజ్ బేకరిని అమ్ముకున్నారని ఆరోపించారు. హైడ్రా అధికారులకు చెప్పి తాజ్ బేకరిని తొలగించాలని కోరారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు సముదాయంలో షట్టర్లు కేటాయింపు, లిఫ్ట్ మెయింటెనెన్స్ పట్ల జరిగిన ఒప్పందాలను బయట పెట్టాలని కోరారు. 2020 నుండి ఇప్పటి వరకు ఎన్నికలు జరగలేదని చెప్పారు. అక్రమంగా ఏర్పాటు చేసిన సంఘంలో అన్నీ అవకతవకలు జరుగుతున్నాయని చెప్పారు. సెల్లార్ లో విపరీతమైన దోమలు, పంది కొక్కులు తాండవం చేస్తూ వాహనాల వైర్లను కొరికి వేస్తున్నాయని చెప్పారు. తాజ్ బేకరికి ఇచిన బాత్ రూమ్లను అపరిశుభ్రంగా ఉంచడం స్థానికంగా రోగాలకు దారి తీస్తున్నాయని చెప్పారు.

# గద్వాలను పార్లమెంటు నియోజకవర్గంగా ప్రకటించాలి

## ఐజను అసెంబ్లీ నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలి



ఎంపీ డీకే అరుణకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

మహబూబ్ నగర్, అక్టోబర్ 13(నమస్తే ఉదయం) గద్వాల పట్టణంలోని డీకే అరుణ తననివాసములో అఖిలపక్ష కమిటీ కలిసి రానున్న 2026 లో జరగనున్న డి లిమిటేషన్ ద్వారా గతంలో గద్వాల పార్లమెంటు నియోజకవర్గంగా ఉండేదని రాజకీయ కారణాలతో గద్వాల ను మార్చి నాగర్ కర్నూల్ పార్లమెంటుగా ఏర్పాటు చేయడం జరిగిందని సువిశాలమైన నాగర్ కర్నూల్ పార్లమెంట్ అచ్చంపేట నుండి ఐజ వరకు 200 కిలోమీటర్లు విస్తరించి ఉందని ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో మరొక పార్లమెంటు నియోజకవర్గం గా ఏర్పాటు చేసే అవకాశం ఉ ందని ఆ సందర్భంగా గద్వాలను మరొక పార్లమెంటు గా ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలని అది ప్రజలకు అనుకూలంగా ఉంటుందని దీంతో గద్వాల జిల్లా మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని పార్లమెంటు సభ్యురాలుగా డీలిమిటేషన్లో భాగస్వామ్యం తీసుకొని చొరవతో పలుకుబడితో గద్వాలను పార్లమెంటుగా రూపొందించాలని వారు కోరారు.లి డి లిమిటేషన్ ద్వారా అసెంబ్లీ సీట్లు పెరిగే అవకాశం ఉన్నందున అందులో దినదిన అభివృద్ధి చెందుతున్న గద్వాలకు దీటుగా జనాభాలో అభివృద్ధిలో ఉన్న ఐజ కేంద్రంగా మరో నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలని మండలాలు ఏవి కలిపిన తమకు అభ్యంతరం లేదని జిల్లాలో మరో అసెంబ్లీ ఏర్పాటు అవసరముందని ముందు నుంచే ఈ దిశగా ప్రభుత్వం దగ్గర పై రెండు ప్రతిపాదనలు ఉంచి అవి నెరవేరేటట్లు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా డీకే అరుణ మాట్లాడుతూ ఐజా అసెంబ్లీ అయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయి తప్పకుండా ఐజను అసెంబ్లీగా రూపొందించడానికి కృషి చేస్తానని ఈ విషయంలో సఫలమయ్యే అవకాశాలు కచ్చితంగా ఉన్నాయని ఆమె భరోసా ఇచ్చారు గతంలోనే ఈ ప్రతిపాదనను ప్రభుత్వం ముందు ఉంచామని తప్పక మీ కోరిక నెరవేరుతుందని చెప్పారు పార్లమెంటు నియోజకవర్గం ఏర్పాటులో ఏ ప్రాతిపదికన తీసుకున్న నాగర్కర్నూల్ పార్లమెంటు చాలా విశాలంగా ఉందని పార్లమెంట్ సభ్యులు అచ్చంపేట నుండి ఐస్ వరకు తిరగడము కష్టమవుతుందని పార్లమెంట్ సభ్యులు ప్రజలను కలుసుకునే అవకాశాలు తక్కువగా ఉ న్నాయని ఇంత విస్తీర్ణంలో ప్రజల బాగోగులు చూడడం వారి కోసం పనిచేయడం కష్టమవుతుందని వైశాల్యపరంగా చూస్తే గద్వాలను పార్లమెంటు నియోజకవర్గంగా ఏర్పాటు చేయడానికి అవకాశం ఉందని హైదరాబాదులోని కొన్ని నియోజకవర్గాల్లో జనాభా ఎక్కువ ఉన్న జనసాంద్రత కూడా ఎక్కువగా ఉంటుందని తక్కువ విస్తీర్ణంలోనే ఎక్కువ జనాభా ఉంటుంది కాబట్టి సువిశాలమైన నాగర్ కర్నూలు పార్లమెంటు మహబూబ్నగర్ పార్లమెంటు నుండి కొన్ని నియోజకవర్గాలను కలిపి గద్వాలను ఏర్పాటు చేసే అవకాశం ఉందని దీనికోసం ప్రభుత్వం దగ్గర ప్రతిపాదనలోంచి తప్పక కృషి చేస్తానని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో అఖిలపక్ష కమిటీ జిల్లా అధ్యక్షులు మరియు టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకట రాములు ఐజ అఖిలపక్ష కమిటీ అధ్యక్షులు సాకలి ఆంజనేయులు గౌరవాధ్యక్షులు జగపతి రెడ్డి బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు రామచంద్రారెడ్డి అఖిలపక్ష కమిటీ నాయకులు రెడ్ క్రాస్ సొసైటీ ఉపాధ్యక్షులు ఎండి తయార్, %దీ=ాం% రాష్ట్ర నాయకులు మరియు జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య, రంగు అశోక్, మహేష్ బాబు, కిరణ్,తెలుగు శ్రీనివాసులు, రాఘవేంద్ర రెడ్డి, శరణప్ప, పులికల్లు రామాంజనేయులు, నేష బసవరాజు తోక నాగన్న తదితరులు పాల్గొన్నారు.



# పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించొద్దు


గద్వాల జిల్లా ప్రతినిధి ( ఉండవెల్లి), అక్టోబర్ 13(నమస్తే ఉదయం) ఆటోడ్రైవర్లు తమ ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించవద్దని ఉండవల్లి ఎస్సై ఆర్ శేఖర్ అన్నారు. సోమవారం ఉండవెల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో..ఓవర్ లోడింగ్ తో కూలీలను తీసుకువెళ్తున్న ఆటోలపై పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ఆటోడ్రైవర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఆటోలు బొలెరో వాహనాలలో అధిక ప్యాసింజర్స్ లేదా కూలీలతో ప్రయాణం అనేది జీవితాలకు ప్రమాదకరమని తెలిపారు. ఆటోడ్రైవర్లు వారి వెంట ఆర్సీ, డ్రైవింగ్ లైసెన్సు ఉంచుకోవాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలను నడపవద్దని అన్నారు. అనంతరం పలు వాహనాలకు చలాన్ విధించినట్లు ఉండవెల్లి ఎస్ఐ తెలిపారు..



అధికారికి ఫిర్యాదు చేస్తున్న గ్రామస్తులు

# మొక్కలకు నీళ్లు పోయకుండానే ...నిధులు డ్రా

కేటిదొడ్డి, అక్టోబర్ 13(నమస్తే ఉదయం)జాతీయ ఉపాధీ హామీ పథకంలో నాటిన మొక్కలకు నీరు అందించే ట్యాంకర్ బిల్లులు కాజేసిన వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. సోమవారం కేటిదొడ్డి మండలం ఉ మిత్యాల గ్రామంలో ఉపాధి హామీ పథకం పనులపై నిర్వహించిన సోషల్ అడిట్ బృందానికి ట్యాంకర్ పేమెంట్ నిధులు పక్కదారి పట్టాయంటూ ఆరోపిస్తు గ్రామానికి చెందిన దస్తగిరి, సత్యం, కుర్మన్న రంగస్వామి, చిన్న తిమ్మప్ప, నర్సప్ప, పాండు, హన్మంతు, తదితరులు ఫిర్యాదు చేశారు. జాతీయ ఉపాధి హామీ పథకం లో భాగంగా 2024- 25 సంవత్సరం లో ఉమిత్యాల గ్రామాల్లో ఉపాధి పథకంలో భాగంగా మొక్కలు నాటారు. అవెన్యూ ప్లాంటేషన్ లో భాగంగా ట్యాంకర్ ల ద్వారా నాటిన మొక్కలకు నీళ్లు పోయాలి కాని పంచాయతీ కార్యదర్శి, సీనియర్ మేటి, టెక్నికల్ అసిస్టెంట్ లు వర్క్ ఐడి 7231173958 పేరిట రూ.22536, వర్క్ ఐడీ 7231094512 పేరిట రూ.73,110, వర్క్ ఐడి 23626 పేరిట రూ.52,342 ఎంబీలు చేశారు. ఎక్కడ నిబంధనలు పాటించకుండా నాటిన మొక్కలకు, నాటని వాటికి కూడా ట్యాంకర్ లు పెట్టి నీళ్లు పోయకుండానే బిల్లులు కాజేశారంటూ గ్రామస్తులు ఆరోపించారు. కూలీలకు చెల్లించిన డబ్బులో జాబ్ కార్డులు సక్రమంగా లేకపోవడంతో పాటు, అవెన్యూ ప్లాంటేషన్ నిర్వహణలో నిర్లక్ష్యం వహించారని ఆరోపించారు. ఉపాధి పనుల పై నిర్వహించిన గ్రామ సభలకు పంచాయతీ కార్యదర్శి, సీనియర్ మేటి, టెక్నికల్ అసిస్టెంట్ గైర్హాజరయ్యారని, కూలీల సంతకాలు చేయకుండానే ట్యాంకర్ బిల్లులు చేసుకుని సుమారు రూ.1.47 లక్షల పైగా నిధులు కాజేసినట్లు, నిధులను దుర్వినియోగం చేసినందుకు అప్పటి గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంటు ప్రొఫెసర్ వీరేష్, టెక్నికల్ అసిస్టెంట్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సమత మధు గౌడ్ నియామక పత్రం అందజేస్తున్న ఎంపీ డీకే అరుణ

# బీజేపీ జిల్లా మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలుగా సమతా మధుగౌడ్

గద్వాల టౌన్, అక్టోబర్ 13(అక్టోబర్ భారతీయ జనతా పార్టీ జిల్లా మహిళా మోర్చా కార్యవర్గాన్ని సోమవారం పార్టీ నగర కార్యాలయంలో మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ ప్రకటించారు. బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలుగా సమతా మధుగౌడ్, జిల్లా ఓబీసి మోర్చా అధ్యక్షులుగా దేవదాస్ ను నియమిస్తు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ...బీజేపీ కేంద్ర ప్రభుత్వం మహిళల సంక్షేమం, సాధికారిత కోసం చేపట్టిన అభివృద్ధి పథకాల గురించి వివరించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, నాయకురాలు డీకే స్నిగ్ధారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



సిపిఆర్ శిక్షణ కార్యక్రమంలో భాగంగా, సిపిఆర్ చేస్తున్న జిల్లా కలెక్టర్

# సి.పి.ఆర్.తో గుండెకు రక్షణ...

## సి.పి.ఆర్. పై ప్రతి ఒక్కరూ శిక్షణ పొందాలి: జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 13(నమస్తే ఉదయం)గుండెపోటు వచ్చిన వ్యక్తులను రక్షించేందుకు సి.పి.ఆర్. పై ప్రతి ఒక్కరూ శిక్షణ పొందాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశపు హాల్ లో జాతీయ స్థాయిలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన సి.పి.ఆర్. కార్యక్రమం పై అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) బెన్ షాలోమ్ లతో కలిసి కలెక్టర్ సమావేశం నిర్వహించారు. అక్టోబర్ 13వ తేదీ నుండి 17వ తేదీ వరకు జాతీయస్థాయిలో చేపట్టిన సి.పి.ఆర్. శిక్షణ కార్యక్రమం పై రాష్ట్రవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టినట్లు తెలియజేశారు. ఆకస్మికంగా గుండె పోటు కు గురైన వారిని సి.పి.ఆర్.తో ఏ విధంగా రక్షించుకోవచ్చునో సంబంధిత శిక్షకులు జిల్లా అధికారులకు ప్రత్యక్షంగా చేసి చూపిస్తూ శిక్షణ ఇచ్చారు.అనంతరం కలెక్టర్ సి.పి.ఆర్.పై అధికారులు, సిబ్బంది తో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు గోపి రామ్, డిఎస్ వెంకన్న , డిఆర్డిఓ వసంత, జిల్లా వైద్య శాఖ అధికారి మల్లికార్జున్ రావు , సిపిఆర్ శిక్షకులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# లంచం తీసుకుంటే చూస్తూ ఊరుకోం

మొదటి పేజీ తరువాయి...

ఉద్ఘాటించారు. పోలీస్ సిబ్బంది వెల్ఫేర్ తన వ్యక్తిగత ప్రయారిటీ అని చెప్పుకొచ్చారు. ఫెయిర్ అండ్ ఫ్రెండ్లీ, ప్రొఫెషనల్ పోలీసింగ్ తన ఫిలాసఫీ అని నొక్కిచెప్పారు డీజీపీ శివధర్ రెడ్డి. కేసుల విషయంలో బేసిక్ పోలీసింగ్తో పాటు టెక్నాలజీని వాడాలని సూచించారు. పేద ప్రజలు ఆపదలో ఉంటే పోలీసులు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఆపదలో ఆదుకున్న వాళ్లని పేదలు ఎల్లప్పుడూ గుర్తు పెట్టుకుంటారని డీజీపీ శివధర్ రెడ్డి పేర్కొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాట్లను పర్యవేక్షించాలి

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి..

## జిల్లా అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్..

జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 13(నమస్తే ఉదయం): జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అధికారులతో అభివృద్ధి కార్యక్రమాలుపై అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) బెన్ షాలోమ్ లతో కలిసి కలెక్టర్ జిల్లా అధికారులతో సమీక్షించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాట్లను మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పర్యవేక్షించాలన్నారు. ఆ సీజనల్, వైరల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, ఫీవర్ సర్వే చేపట్టాలని, వైద్య పరీక్షలు చేయాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ముందస్తుగా సమావేశాలు ఏర్పాటు చేసి వైద్య సిబ్బందిని అప్రమత్తం చేయాలన్నారు..ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని, జాప్యం తగదన్నారు.ఈ సమీక్ష సమావేశంలో జనగామ, స్టేషన్ ఘన్పూర్ ఆర్డీవోలు గోపి రామ్, డి .ఎస్. వెంకన్న, డిఆర్డిఓ వసంత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## తల్లి పోషణను పట్టించుకోని కొడుకుపై

# కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన తల్లి



గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 13(నమస్తే ఉదయం) చదువు రాని వాళ్ళు తల్లిదండ్రుల ఆస్తి తీసుకుని తల్లిదండ్రలను పట్టించుకోవట్లేదు అంటేనే కొన్ని సంఘటనలు మనసును ఎక్కడో తాకుతుంది. అలాంటిది ప్రభుత్వ ఉపాధ్యాయుడైన కొడుకు ఓ ప్రభుత్వ ఉద్యోగి ఒప్పొందం ప్రకారం తన తల్లి పోషణకు అవసరమయ్యే నెలవారి ఖర్చులు ఇవ్వకపోవడంతో సోమవారం జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేసింది. తల్లిని పట్టించుకోవట్లేదని జిల్లా కలెక్టర్ కు తల్లి ఫిర్యాదు చేసిన సంఘటన జిల్లాలో సంచలనం లేపుతుంది. వివరాలోకి వెళ్లితే... గద్వాల పట్టణం వీవర్స్ కాలనీకి చెందిన శంకరమ్మకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉండగా ఇద్దరు కుమారులు ప్రభుత్వ ఉద్యోగస్తులుగా మంచి స్థానంలో ఉ న్నారు.అనారోగ్య కారణాల వల్ల సంపాదించిన ఆస్తి, మరియు వారసత్వంగా వచ్చిన ఆస్తులను ఇద్దరు కుమారులకు, కూతురి పేరిట సమాన భాగాలుగా ఆస్తి పంపకాలు చేశారు. పెద్దల సమక్షంలో జరిగిన ఒప్పందం ప్రకారం అనారోగ్య సమస్యలకు అయ్యే చికిత్సల ఖర్చుల నిమిత్తం మరియు ఖర్చుల నిమిత్తం ఇద్దరు కుమారులు ఒక్కొక్కరు నెలకు రూ. 10,000, మరియు కుమార్తె రూ.2,000 ఇచ్చే విధంగా పెద్ద మనుషుల సమక్షంలో అగ్రిమెంట్ రాసుకున్నారు. చిన్న కొడుకు, కూతురు నెల నెల డబ్బులు వేస్తున్నారు కానీ పెద్ద కొడుకు నెల నెల శంకరమ్మ ఖర్చుల కోసం వేయవలసిన డబ్బులు వేయమంటే వేయను ఏమి చేసుకుంటావో చేసుకపో, మళ్ళీ మళ్ళీ అడుగితే మిమ్మల్ని నాశనం చేస్తామని శంకరమ్మ పెద్ద కొడుకు, కోడలు బెదిరింపులకు గురిచేస్తున్నారని జిల్లా కలెక్టర్ సంతోష్ కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసింది. తన వద్ద ఉన్న బంగారు ఇవ్వాలని టీచర్ అయిన పెద్ద కోడలు మానసికంగా హింసిస్తుందని ఫిర్యాదు చేసింది. గౌరవప్రదమైన టీచర్ వృత్తిలో ఉంటూ వృధ్యాపంలో ఉన్న నన్ను మానసికంగా, శారీరకంగా హింసిస్తున్న నా పెద్ద కుమారుడు, పెద్ద కోడలుపై తగిన చర్యలు తీసుకుని, అలాగే ఒప్పందం ప్రకారం నెల నెల ఇస్తామన్న రూ. 10,000 డబ్బులను వారి జీతం నుండి నేరుగా నాకు వచ్చేవిదంగా అధికారులు చర్యలు తీసుకోవాలని బాధితురాలు శంకరమ్మ పేర్కొంది.

## జనగామ డీసీసీ అధ్యక్షుడి ఎన్నిక కోసం

# ముగిసిన ప్రజాభిప్రాయ సేకరణ

## సంఘటన్ సృజన్ అభియాన్ ముగిసిన జనగామ జిల్లా తుది సమావేశం

జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 13 (నమస్తే ఉదయం) టీపీసీసీ ఆదేశాల మేరకు జనగామ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో "సంఘటన్ సృజన్ అభియాన్" తుది దశ సమావేశం సోమవారం పసరమడ్ల స్టేజ్‌లో ఉన్న ఉషోదయ కన్వెన్షన్ జరిగింది. ఈ సమావేశానికి ఏఐసీసీ పరిశీలకులు దేబాసిస్ పట్నాయక్, టీపీసీసీ పరిశీలకులు ఎండి.అవేజ్ , అరుణ్ హాజరై కార్యక్రమానికి సారథ్యం వహించారు. జనగామ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో డీసీసీ అధ్యక్ష పదవికి దరఖాస్తు చేసిన నాయకులతో పరిశీలకులు ముఖాముఖి సమావేశమై వారి అభిప్రాయాలను సేకరించారు. సామాజిక సమతుల్యత, నాయకత్వ నిర్మాణం, పార్టీ బలోపేతం వంటి అంశాలపై సివిల్ సొసైటీ, సామాజిక సంఘాల ప్రతినిధులతో విస్తృత చర్చలు జరిగాయి. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి నాయకులు, మాజీ చైర్మన్లు, మండల కమిటీ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, సమన్వయ కమిటీ సభ్యులు, అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సంఘటన్ సృజన్ అభియాన్ - జనగామ జిల్లా తుది సమావేశం మాట్లాడుతున్న కొమ్మూరి ప్రతాప్ రెడ్డి

# ఖమ్మం జిల్లా పరిధిలో ఉన్న మున్సిపల్ వర్కర్స్ సమస్యల పరిష్కరించాలి

## ఏఐటీయూసీరాష్ట్ర ప్రధాన కార్యదర్శి యేసు రత్నం

## తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్, ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యేసు రత్నం డిమాండ్



ఖమ్మం జిల్లా పరిధిలో గల ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్, మధిర ,వైరా , సత్తుపల్లి, ఏదిలాపురం, కల్లూరు తదితర మున్సిపాలిటీలలో మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ , ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యేసు రత్నం డిమాండ్ చేశారు.సోమవారం హైదరాబాదులోని తెలంగాణ కమిషనర్, డైరెక్టర్ అప్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (సిడిఎంఏ) లోని జాయింట్ డైరెక్టర్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కు సంబంధించి 16 మందిని కార్పొరేషన్ నుండి నేరుగా అవుట్సోర్సింగ్ వర్కర్స్ గా గుర్తించడానికి జులై 23వ తేదీన కౌన్సిల్ లో తీర్మానం చేసి సిడిఎంఏ కు పంపారని అయినా ఇంతవరకు ఎటువంటి పిలుపు రాకపోవడంతో వారే నేరుగా సిడిఎంఏ కు రావడం జరిగిందన్నారు. ఆ 16 మంది వర్కర్లను ప్రభుత్వం వెంటనే ఔట్సోర్సింగ్ వర్కర్లుగా గుర్తించాలన్నారు. వైరా మున్సిపాలిటీకి సంబంధించి 50 మంది కార్మికులను 2018లో స్పెషల్ డ్రైవ్ లో తీసుకున్నారని వారికి నెలకు కేవలం 10,500 మాత్రమే చెల్లిస్తున్నారని వాస్తవానికి వారికి కూడా జీవో నెంబర్ 14 ప్రకారం జీతాలు ఇవ్వాల్సి ఉ ఒదన్నారు. ఈ విషయంపై అక్కడి అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా సమస్య పరిష్కారం కావడం లేదన్నారు. కల్లూరు మున్సిపాలిటీ గా మే 26 వ తారీకున ఏర్పడిందని ఇప్పటివరకు ఉద్యోగులకు సంబంధించిన బదలాయింపు పూర్తి కాలేదు అన్నారు. తద్వారా దాదాపు 107 మంది కార్మికులకు ఐదు నెలల నుండి శాలరీ రావడం లేదని దానికి కారణం కేవలం అధికారుల నిర్లక్ష్యమేనన్నారు. మధిర మున్సిపాలిటీలో పనిచేస్తున్న కొంతమంది కార్మికులకు ఈఎస్ఐ చెల్లించడం లేదని తద్వారా ఏదైనా ఆరోగ్య సమస్య వచ్చినప్పుడు ఆ కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతారని కనుక అధికారులు స్పందించి ఎవరెవరుకు ఈఎస్ఐ చెల్లించలేదు వారిని గుర్తించి తక్షణమే చెల్లించాలన్నారు. ఏదులాపురం సత్తుపల్లి తదితర మున్సిపాలిటీలలో జనాభాకు తగిన కార్మికుల సంఖ్య లేకపోవడం కారణంగా కార్మికులు తీవ్ర పని ఒత్తిడికి లోనవుతున్నారని కనుక జనాభా ప్రాతిపదికన దక్షిణమే నూతనంగా కార్మికులను నియమించుకోవాలని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అన్ని మున్సిపాలిటీలలో ఉన్న స్టాఫ్ మరియు పారిశుద్ధ కార్మికులకు పీఎఫ్ ఈఎస్ఐ వంటి సౌకర్యాలను కల్పించాలన్నారు. కేంద్ర ప్రభుత్వంతో కలిసి హెల్త్, లైఫ్ ఇన్సూరెన్స్ లను చేయించాలన్నారు. పారిశుధ్య కార్మికులకు,సబ్బులు, నూనె, బూట్లు, రైన్ కోట్లు, గ్లౌజులు ,యూనిఫామ్, యాప్రాన్, , ఐడెంటి కార్డ్స్ వంటి సౌకర్యాలను కల్పించాలనీ ఆయన ఈ సందర్భంగా అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ %ഠ% ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి, రాష్ట్ర కోశాధికారి వి .హరినాథ్ , రాష్ట్ర నాయకులు ఏం. మద్దిలేటి , ఏఐటియుసి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు", లిఖమ్మం జిల్లా మున్సిపల్ స్టాఫ్ %ഠ% ఔట్సోర్సింగ్ వర్కర్ యూనియన్ నాయకులు గుడ్ల మహేష్ బాబు , బుర్ర రవి, లింగాల అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పని ఒత్తిడి కారణంగా తమ ఉద్యోగాలకు రాజీనామ చేస్తున్న అంగన్వాడీ టీచర్లు

బుద్వేల్, అక్టోబరు 13 (నమస్తే ఉదయం) : రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోకి వచ్చే శేరిలింగం పల్లి ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్మెంట్ స్కీమ్ (ఐసీడీఎస్) పరిధిలో పనిచేస్తున్న ఆంగన్ వాడీ టీచర్లు పని ఒత్తిడి, వేధింపుల కారణంగా తమ విధులకు రాజీనామ చేస్తున్నారు. ఇప్పటి వరకు మైలార్ దేవుపల్లి సెక్టార్ లో ఇద్దరు ఆంగన్ వాడీ టీచర్లు రాజీనామ చేయగా మరి కొంతమంది అదే బాటలో ఉన్నట్లు తెలుస్తుంది. దీనికంతటికి సూపర్వైజర్ స్థాయి అధికారిణీ వేదింపులే కారణమని పలువురు అంగన్వాడీ టీచర్లు అం టున్నారు. రెండు రోజుల క్రితం సైతం ఓ అంగన్వాడీ కేంద్రానికి తనిఖీ కోసం వెళ్లిన సదరు సూపర్వైజర్ సరిగ్గా పనిచేయాలని, లేనట్లయితే గతంలో ఇద్దరు రాజీనామ చేసి వెళ్లిపోయినట్లు మీరు కూడా వెళ్లి పోండి అని అన్నట్లు తెలిసింది. సూపర్వైజర్ స్థాయి అధికారిణీ ని తమ ప్రాంతం నుంచి మార్చాలని, లేనట్లయితే మరి కొన్ని రోజులలో ఇంకొందరు అంగన్వాడీ టీచర్లు రాజీనామ చేసే అవకాశాలు ఉన్నాయని పలువురు గుర్తు చేస్తున్నారు. 18 సంవత్సరాలుగా తాము అంగన్వాడీ టీచర్లుగా పనిచేస్తున్నామని, ఇప్పుడు అధికారులు తాము చేస్తున్న ప్రతి సర్వే ను అన్ లైన్ లో పెట్టమని ఒత్తిడి చేస్తుండటం వల్ల పనిభారం ఎక్కువై తట్టుకోలేక పోతున్నామని అంటున్నారు. తమకు మరింత శిక్షణ ఇవ్వాలని కోరుతున్నారు. ఒత్తిడి తట్టుకోలేక రాజీనామ చేయడం బాధగానే ఉన్నా మరేమి చేయలేక తమకు అన్నం పెట్టే ఉద్యోగాలకు రాజీనామ చేయాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. బిడ్డ జన్మనిచ్చినప్పటి నుంచి ఓ వ్యక్తి మరణించేవరకు చేయవల్సిన అన్ని సర్వేలు తాము చేస్తున్నామని అంగన్వాడీ టీచర్లు అంటున్నారు. అవే కాకుండ ఎన్నికల విధులు, పల్సపోలియో చుక్కల పంపిణీ, వివిధ రకాల మెడికల్ సర్వేలు ఇలా ఒకటి కాదు అన్ని రకాల సర్వేలు, విధులను చేస్తు అంగన్వాడీ కేంద్రాలను నడుపుతున్నామన్నారు. తమ పై ఒత్తిడి లేకుండ పనులు చేయించుకుంటే మంచిదని గుర్తు చేస్తున్నారు.

**ఆన్ లైన్ సరిగ్గా చేయలేకనే మానేస్తున్నారు: పద్మజ, సూపర్వైజర్, మైలార్దేవుపల్లి సెక్టార్ :**

కొందరు అంగన్వాడీ టీచర్లు ఆన్లైన్ సరిగ్గా చేయలేకనే రాజీనామ చేస్తున్నారని ఐసీడీఎస్ శేరిలింగంపల్లి ప్రాజెక్టు మైలార్దేవుపల్లి సెక్టార్ సూపర్వైజర్ పద్మజ తెలిపారు. పోన్ లో అందుబాటులో ఉండటం లేదన్నారు. ఒకరు తాము మహబూబ్ నగర్ వెళ్తున్నామని వెళ్లిపోయారని, మరొకరు వారి ఇష్టపూర్వకంగానే రాజీనామ చేశారని తెలిపారు. తాము ఎవరిని బలవంతంగా రాజీనామ చేయమని అడగడం లేదన్నారు. ఒక కేంద్రంలో మాత్రం పనిచేయడం రాకపోతే రాజీనామ చేసి వెళ్లిపో అని అన్నానని తెలిపారు.

**తాము ఉన్నతాధికారులకు సమాదానం చెప్పాలి : కవిత, సీడీపీఓ, ఐసీడీఎస్ శేరిలింగంపల్లి ప్రాజెక్టు**

తాము జిల్లా స్థాయి అధికారులకు సమాదానం చెప్పాల్సి ఉంటుందని, అందుకే అంగన్వాడీ టీచర్లను చేస్తున్న పనిని ఆన్లైన్ లో పెట్టమని అడుగుతుంటామని శేరిలింగంపల్లి ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ కవిత తెలిపారు. రాజీనామ చేసిన ఇద్దరు అంగన్వాడీ టీచర్లు కూడా వారి ఇష్టానుసారంగానే రాజీనామ చేశారన్నారు.




జిల్లా స్థాయి కి ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డాక్టర్ ఎం సుగుణ రెడ్డి

## జోనల్ లెవల్ స్కూల్ గేమ్స్ లో రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రతిభ

బుద్వేల్, అక్టోబరు 13 (నమస్తే ఉదయం) : శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం జరిగిన పాఠశాల స్థాయి జోనల్ గేమ్స్ లలో రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. వారిని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డాక్టర్ ఎం.సుగుణారెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు. జిల్లా స్థాయి కి ఎంపికైన విద్యార్థులను ఆమె అభినందించి మరింత రాణించాలని ఆశీర్వదించారు. కబడ్డీ అండర్- 17 బాలుర విభాగంలో ఎం. సాయి చరణ్, రామ్ చరణ్ లు, కబడ్డీ అండర్- 14 బాలుర విభాగంలో ఎ. అమర్ సింగ్, ఆర్ సంతోష్, కె రవికుమార్, వాలీబాల్ అండర్- 17 బాలుర విభాగంలో సంతోష్, తేజ, వాలీబాల్ అండర్ 14 బాలుర విభాగంలో డి. హేమచంద్ర, కబడీ అండర్- 14 బాలికల విభాగంలో బి. పావని, ఖోఖో అండర్ -14 బాలికల విభాగంలో కె. సింధు లు ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ కు ఎంపికైనారు.



అల్వాల్ మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందిస్తున్న కాలనీవాసులు.

## నెలకొన్న సమస్యలకు పరిష్కార మార్గం చూపాలి.

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( మల్కాజిగిరి నియోజకవర్గం ) అక్టోబర్ 13 ( నమస్తే ఉదయం ) కాలనీలలో నెలకొన్న సమస్యలకు పరిష్కార మార్గం చూపాలని అశోక్ కుమార్ అన్నారు. సోమవారం అల్వాల్ సర్కిల్ లో నిర్వహిస్తున్న ప్రజావాణిలో పలు సమస్యలపై వినతి పత్రాలను డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కిషన్ ప్రసాద్ కాలనీలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు అంతర్గత రోడ్లు పాడయినాయని వినతి పత్రం ద్వారా వ్యక్తపరచమన్నారు. వెంటనే పాడైన రోడ్లకు మరమ్మతులు చేపట్టి ప్రజలకు సౌకర్యంగా మార్చాలని అన్నారు. డ్రైనేజీ వ్యవస్థ దెబ్బతిన్నది రోడ్డంతా అస్తవ్యస్తంగా మారిందని వ్యక్తపరిచారు. విద్యుత్ దీపాలు సరిగా పనిచేయడం లేదని డిసి శ్రీనివాస్ రెడ్డికి సమర్పించిన వినతి పత్రంలో వ్యక్తపరిచామన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు అశోక్ కుమార్, శివకుమార్, రాజకుమార్, సునీల్, కుమార్ ,లోకేష్ ,బాలరాజ్ ,రామ్ చందర్ తదితరులు పాల్గొన్నారు.




సమాచార హక్కు చట్టం పై అవగాహన కార్యక్రమంపై నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న అధికారులు

## ప్రతి అధికారికి సమాచార హక్కు చట్టంపై అవగాహన ఉండాలి

బుద్వేల్, అక్టోబరు 13 (నమస్తే ఉదయం): ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం లో సోమవారం సమాచార హక్కు చట్టం - 2005 పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వర్శిటీ రిజిస్ట్రార్ డాక్టర్ జీఈసీహెచ్ విద్యాసాగర్ ఆన్ లైన్ విధానంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో విశ్వవిద్యాలయ అధికారులు, కంట్రోలర్ శ్రీనివాస్ రావు, జాయింట్ రిజిస్ట్రార్ డి.శివాజీ, వర్శిటీ పరిధిలోని కళాశాలల అసోసియేట్ డీన్ లు పరిశోధన స్థానాల అధిపతులు, అసోసియేట్ డైరెక్టర్స్ ఆఫ్ రీసెర్చ్, కృషి విజ్ఞాన కేంద్రాల సమన్వయ కర్తలు పాల్గొన్నారు. సమాచార హక్కు చట్టం అమలు గురించి రిజిస్ట్రార్ జీఈసీహెచ్ విద్యాసాగర్, కంట్రోలర్ శ్రీనివాస్ రావు లు వివరించారు. సమాచార హక్కు చట్టం అమలు పై రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ఉన్నత విద్యామండలి నిరంతరం సమీక్ష చేస్తున్నాయని తెలిపారు. ప్రతి అధికారి ఈ చట్టం పై పూర్తి అవగాహన కల్పించుకోవాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాన్ని వర్శిటీ పౌర సంబంధాల అధికారి డాక్టర్ వి.సుధాకర్, సహాయ పౌర సంబంధాల అధికారి టి. మార్ఫ్ బాబు లు సమన్వయం చేశారు.



విజేతలకు ప్రశంసా పత్రాలను అందచేస్తున్న ఐ ఐ ఎం ఆర్ డైరెక్టర్ డాక్టర్ తారా సత్యవతి

## ఐఐఎంఆర్ లో ముగిసిన హింధీ చేతన మాస్

బుద్వేల్, అక్టోబరు 13 (నమస్తే ఉదయం) : అధికార బాష హిందీ లో మాట్లాడటం, ప్రసంగాలు చేయడం కేంధ్ర ప్రభుత్వ సంస్థలలో పనిచేస్తున్న శాస్త్రవేత్తలు, అధికారులు, ఉద్యోగులు నేర్చుకోవాలని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్ రీసెర్చ్ (ఐఐఎంఆర్) డైరెక్టర్ డాక్టర్ తారా సత్యవతి అన్నారు. సెప్టెంబరు 14 నుంచి అక్టోబరు 13 వరకు రాజేంద్రనగర్ లోని ఐఐఎంఆర్ లో జరిగిన హింధీ చేతన మాస్ కార్యక్రమ ముగింపు సమావేశంలో ఆమె సోమవారం పాల్గొన్నారు. హిందీ చేతన మాస్ లో నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన వారికి ఆమె బహుమతులు అందజేశారు. అధికార భాష అయిన హిందీ, స్థానిక బాషలలో మాట్లాడి పరిశోధన ఫలితాలు రైతులకు, ప్రజలకు వివరించినప్పుడు సత్ఫలితాలు ఉ ఒటాయన్నారు. అధికారిక భాష ను ప్రోత్సహించడానికి ఐఐఎంఆర్ కు చెందిన రీతు దలాల్, షేక్ రుక్మాన్ లు చేస్తున్న కృషికి గాను డాక్టర్ తారా సత్యవతి వారికి నగదు బహుమతులు, ప్రశంసా పత్రాలతో అభినందించారు. వివిధ పోటీలలో గెలుపొందిన వారికి సైతం బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ జిను జాకబ్, డాక్టర్ మహేశ్ కుమార్లు పాల్గొన్నారు.




రోడ్డు విస్తీర్ణం తగ్గించాలని రోడ్డుపై నిరసన తెలుపుతున్న కాలనీవాసులు....

## రాజీవ్ రహదారిపై ఎలివేటెడ్ కారిడార్ ను 200 అడుగుల నుండి 120 తగ్గించాలి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( మల్కాజిగిరి నియోజకవర్గం ) అక్టోబర్ 13 ( నమస్తే ఉదయం ) అల్వాల్ లో రాజీవ్ రహదారి లో చేపట్టిన రోడ్డు మరమతులలో విస్తీర్ణం తగ్గించాలని సంఘ సేవకులు తేలుకుంట సతీష్ గుప్తా అన్నారు. సోమవారం అల్వాల్ సర్కిల్ పరిధిలోని లోతుకుంట నుండి తెలంగాణ తల్లి విగ్రహం వరకు కాలనీల ప్రజలు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాజు రహదారిలో చేపట్టిన రోడ్డు మరవతులలో విస్తీర్ణం తగ్గించాలని అన్నారు. రాజీవ్ రహదారిపై నిర్మిస్తున్న ఎలివేటెడ్ కారిడార్ ను 200 అడుగుల నుండి 120 అడుగుల వరకు కుదించాలన్నారు. ప్రధాన రహదారిపై చేపట్టిన రోడ్డు మరమ్మతులలో రోడ్డు విస్తీర్ణం తగ్గించాలని అన్నారు. రోడ్ల మరమ్మతులు చేపట్టడం వలన రోడ్డుకి ఇరువైపులా ఆస్తులు కోల్పోతున్నారని చెప్పారు. ప్రధానంగా రోడ్డు విస్తరణ ను తగ్గించినట్లయితే ఎంతో మందికి ఊరట లభిస్తుందని చెప్పారు. లేనిపక్షంలో చాలామంది సీనియర్ సిటిజెన్సులు పైసా పైసా కూడబెట్టుకొని నిర్మించుకున్న ఇండ్లు ఆస్తులను కోల్పోవడం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతు బజార్ దగ్గర గల బ్రిడ్జి రోడ్డు ను తెలంగాణ తల్లి నుండి నేరుగా నిర్మించాలని దాని వలన జీవీ రెడ్డి కాలనీ వారికి చాలా ఉపశమనం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ రహదారి ప్రాపర్టీస్ ఓనర్స్ జేఏసీ ప్రతినిధులు డాక్టర్ సుధాకర్, రాఘవేంద్ర, సూర్య ప్రకాష్ రెడ్డి భాష ,కృష్ణారెడ్డి కమలయ్య ధనలక్ష్మి ,సచిన్, అనురాధ, విజయలక్ష్మి, కాలనీవాసులు తదితరులు బాధితులు పాల్గొన్నారు.




ఐ పి ఎం సదస్సులో పాల్గొన్న అధికారులు

## ఇంటిగ్రేటెడ్ ఫెస్ట్ మేనేజ్మెంట్ పై ప్రతి అధికారికి అవగాహన ఉండాలి

బుద్వేల్, అక్టోబరు 13 (నమస్తే ఉదయం) : తెలంగాణ వ్యవసాయ, ఉద్యానవన అధికారులకు ఇంటిగ్రేటెడ్ ఫెస్ట్ మేనేజ్మెంట్ పై ఐదు రోజుల పాటు మానవ వనరుల అభివృద్ధి పై నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమం రాజేంద్రనగర్ లో సోమవారం ప్రారంభమైంది. భారత ప్రభుత్వ వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వశాఖ, మొక్కల రక్షణ, క్వారంటైన్, నిల్వ డైరెక్టరేట్ క్రింద హైదరాబాద్ లోని సెంట్రల్ ఇంటిగ్రేటెడ్ పెస్ట్ మేనేజ్మెంట్ సెంటర్ ద్వారా ఈ శిక్షణ కార్యక్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యానవన శాఖ డైరెక్టర్ షేక్ యాస్మీన్ భాష పాల్గొని ప్రారంభించారు. ఇంటిగ్రేటెడ్ పెస్ట్ మేనేజిమెంట్ పై క్షేత్ర స్థాయి అధికారులకు పూర్తి అవగాహన ఉండాలన్నారు. వ్యవసాయ, ఉద్యాన రంగంలో రాష్ట్రం సాదించాల్సిన ఉ త్పత్తి, ఉత్పాదకతలపై అధికారులకు పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ఐపీఎం విభాగం ఇంచార్జి జాయింట్ డైరెక్టర్ డాక్టర్ సునీతా పాండే ఇంటిగ్రేటెడ్ ఫెస్ మేనేజ్మెం ట్ పద్ధతులను వివరించారు. కార్యక్రమంలో బెంగుళూరు లోని రీజినల్ ఇంటిగ్రేటెడ్ ఫెస్ట్ మేనేజ్మెంట్ సెంటర్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ఎ సిద్ధిఖీ, వెంకట్రెడ్డి, అర్ సునీత లు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733